ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 50 | పేజీలు: 6 | వెల: రూ.3/- | బుధవారం 3 జూన్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## కారుణ్య నియామకాలకు వివాహిత
# కుమార్తెలూ అర్హులే



### సంచలన తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జూన్ 2 (ప్రభాత ఉదయం)**

కోరుణ్య నియామకాలకు వివాహిత కుమార్తెలు కూడా అర్హులేనని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహిత కుమార్తెను కుటుంబం నిర్వచనం నుంచి మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. అలహాబాద్ హైకోర్టు తీర్పును కొట్టివేస్తూ, బాంబే హైకోర్టు తీర్పుతో ఏకీభవించింది. వివాహం కారణంగా అర్హత ఉన్న కూతురికి సామాజిక సంక్షేమ ప్రయోజనాలు లేకుండా చేయడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. యూపీకి చెందిన ఒక వివాహిత మహిళ తన తల్లి మరణం తర్వాత రేషన్ షాప్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేయగా, 'వివాహిత కూతురు' అనే కారణంతో నిరాకరించారు.

## పశ్చిమ ఆసియాలో
# మళ్లీ యుద్ధ మేఘాలు

కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు

'హార్ముజ్' జలసంధి పూర్తిగా మూసివేత



2

## 30 నెలల్లో ప్రజల ఆశలు,
# ఆకాంక్షలు నెరవేర్చాం
## రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం

### సీఎం రేవంత్ రెడ్డి

- పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు
- ప్రభుత్వ పురోగతిని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి
- అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని హర్షం
- 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నదే లక్ష్యమని వెల్లడి



**హైదరాబాద్, జూన్ 2 (ప్రభాత ఉదయం)**

ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన కల అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దానికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటే మార్గమని తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా నిలబెట్టాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. దీనికి ప్రజల అండదండలు, సహకారం కావాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో ఈ లక్ష్యాన్ని చేరుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల్లో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఆయన, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీఎం జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రెండున్నరేళ్లలో అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌పై అభిమానం చూపారని సీఎం రేవంత్ తెలిపారు. ఈ ఆదరణ తమ ప్రభుత్వంపై మరింత బాధ్యతను మోపిందన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని తరహాలో తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాచరిక ఆలోచనలను ఓడించి ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారని వ్యాఖ్యానించారు. 30 నెలల్లో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించామని పేర్కొన్నారు. 2047 విధాన పత్రంలో రైతులకు ప్రాధాన్యం ..మిగతా 2లో



## సంక్షేమం నుంచి సంక్షోభంలోకి
# తెలంగాణ
### తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్, జూన్ 2 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి, బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు తెలంగాణ కళాకారులకు కేటీఆర్ సన్మానం చేశారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒకపడు అభివృద్ధి, సంక్షేమానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభంలోకి నెట్టబడిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నో పాటలు రాశారని కేటీఆర్ గుర్తు చేశారు. ఉద్యమ ప్రస్థానంలో కేసీఆర్ అనేక పాత్రలు పోషించారని, తెలంగాణ సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో' అనే నినాదంతో ముందుకు సాగి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. కేసీఆర్ జీవిత గాథపై సినిమా తీయాలని ఒక దర్శకుడు తనను కలిసిన సందర్భాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆలోచిద్దామని కేసీఆర్ చెప్పారని, తెలంగాణ ఆవిర్భావం అనేది అన్ని ప్రతికూల పరిస్థితులను ఛేదించి సాధించిన చారిత్రక విజయమని ఆ దర్శకుడు అభిప్రాయపడ్డారని తెలిపారు. కేసీఆర్ అనే మూడు అక్షరాల ముందు 'ముఖ్యమంత్రి' అనే పదవి చాలా చిన్నదిగా కనిపిస్తుందని ఆయన వ్యాఖ్యానించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన కేటీఆర్. 'పుష్కర తెలంగాణ ఇపడు ముష్కరుల తెలంగాణగా మారిపోయింది. నిష్ఫల తెలంగాణగా మారిపోయింది' అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం పదవిని మాత్రమే కాదు అవసరమైతే ప్రాణత్యాగానికీ సిద్ధపడ్డ నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు.



## తెలంగాణ ఏమైనా
# మీ అయ్య జాగీరా?
### రావొద్దనడానికి మీరెవరు: పవన్ కల్యాణ్ ఫైర్

- తెలంగాణలో ఇకపై జనసేన పోటీ చేస్తుందని పవన్ ప్రకటన
- బెదిరింపులకు, హెచ్చరికలకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- తాను తెలంగాణకు వ్యతిరేకం కాదని, విభజన తీరునే తప్పుపట్టానని వెల్లడి
- అధికారంపై ఆశ లేదు, సమాజంలో మార్పు మాత్రమే లక్ష్యమని ఉద్ఘాటన

2లో..

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు
# ప్రత్యర్థులే లేరు
### భట్టి విక్రమార్క
### బీజేపీ రైతు వ్యతిరేక పార్టీ అని విమర్శ

**హైదరాబాద్, జూన్ 2 (ప్రభాత ఉదయం)**



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై మీడియా ప్రత్యేక దృష్టి పెట్టాలని, అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ ఉ పముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఈ 'ఎస్ఐఆర్ మ్యాపింగ్' అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ఆయన కోరారు. సచివాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై ఆయన కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అసలు ప్రత్యర్థులే లేరని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ తీరును తప్పుబడుతూ.. "భారతీయ జనతా పార్టీ పక్కా రైతు వ్యతిరేక పార్టీ" అని ఆయన దుయ్యబట్టారు.

## అన్నామలై..
# బీజేపీకి గుడ్‌బై!
### కొత్త పార్టీ ఏర్పాటుపై దృష్టి.. సొంత పార్టీతో ఉపఎన్నికల్లో పోటీ

**కోయంబత్తూరు జూన్ 2 (ప్రభాత ఉదయం)**



తమిళనాడు రాజకీయాల్లో సంచలన మార్పు చోటుచేసుకుంది. దేశవ్యాప్తంగా ఎంతో క్రేజ్ సంపాదించుకున్న ఐపీఎస్ మాజీ అధికారి, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కే. అన్నామలై ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ఎల్. సంతోష్‌లను కలిసి తన 5 పేజీల రాజీనామా లేఖను సమర్పించారు. కొద్ది రోజులుగా అన్నామలై తదుపరి అడుగులపై సాగుతున్న ఉత్కంఠకు ఈ నిర్ణయంతో తెరపడింది. గత ఆరేళ్లుగా తమిళనాట బీజేపీకి 'స్టార్' ఇమేజ్ తెచ్చిన అన్నామలై, తాజాగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలిసి రాజీనామా లేఖను అందజేశారు. ఐదు పేజీల సుదీర్ఘ లేఖలో ఆయన పార్టీ కేంద్ర నాయకత్వంతో తనకు ఉన్న వ్యూహాత్మక విభేదాలను స్పష్టంగా ప్రస్తావించినట్లు తమిళ మీడియా వర్గాలు చెబుతున్నాయి. ప్రత్యేకించి ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో ఏఐఏడీఎంకే తో పొత్తు పెట్టుకోవాలన్న ఢిల్లీ పెద్దల నిర్ణయంపై ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

# తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా?

**హైదరాబాద్, జూన్ 2 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ గడ్డతో తనకు రాజకీయాలకు అతీతమైన అనుబంధం ఉందని, ఈ ప్రాంతంపై ఎనలేని ప్రేమ ఉందని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. తనపై కొందరు చేస్తున్న విమర్శలు, బెదిరింపుల నేపథ్యంలో ఆయన మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఘాటుగా స్పందించారు. ఇకపై తెలంగాణలో జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని సంచలన ప్రకటన చేశారు. ఈ నిర్ణయంతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి తెరలేపారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావని, ఇక్కడ నీకేం పని అని కొందరు నన్ను ప్రశ్నిస్తున్నారు. దాడులు చేస్తామని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ ఏమైనా వాళ్ల అయ్య జాగీరా? ఇలాంటి బెదిరింపులకు భయపడే వ్యక్తిని నేను కాదు," అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో తనను తిరగనివ్వబోమని బెదిరించినప్పుడు, తన 'వారాహి' వాహనానికి అనుమతులు ఇచ్చి అండగా నిలబడింది తెలంగాణ సమాజమేనని ఆయన గుర్తుచేశారు. జనసేన పార్టీ పుట్టిందే తెలంగాణ నడిబొడ్డున అని, ఈ గడ్డ రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తనకు ఉందని స్పష్టం చేశారు.



**విభజన తీరునే వ్యతిరేకించాను**

తాను ఎన్నడూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకం కాదని పవన్ కల్యాణ్ మరోసారి స్పష్టం చేశారు. "రాష్ట్రాన్ని విభజించిన తీరును మాత్రమే నేను వ్యతిరేకించాను. పార్లమెంట్ తలుపులు మూసి, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టాను. అంతేగానీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేను ఎప్పుడూ గౌరవించాను. సామాజిక తెలంగాణ రావాలన్నదే నా ఆకాంక్ష" అని వివరించారు. ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో మొదలైన వివాదాన్ని పట్టుకుని, ప్రెస్ క్లబ్‌లో సమావేశాలు పెట్టి మరీ తనను తిట్టే స్థాయికి కొందరు దిగజారారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్**

తనపై వస్తున్న భూకబ్జా ఆరోపణలపైనా పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. "హైదరాబాద్‌లో నేను ఒక చెరువును కబ్జా చేశానని ఆరోపిస్తున్నారు. నేను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నా. ఆ భూమిని పరిశీలించండి. నేను కబ్జా చేశానని నిరూపణ అయితే, ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవచ్చు. నాపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవచ్చు" అని బహిరంగ సవాల్ విసిరారు. తనకు అధికారం మీద ఆశ లేదని, ఏపీలోనే తాను అధికారాన్ని ఆశించలేదని, అలాంటిది తెలంగాణలో ఎందుకు ఆశిస్తానని ప్రశ్నించారు. వ్యవస్థలో మార్పు తీసుకురావడమే తన ఏకైక లక్ష్యమని పునరుద్ఘాటించారు.

**క్షేత్రస్థాయిలోకి జనసేన.. ఇక పోటీయే**

తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయాలని క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు ఎప్పటినుంచో కోరుతున్నారని పవన్ తెలిపారు. "ఇన్నాళ్లూ ఓపిక పట్టాం. ఇకపై ఊరుకునేది లేదు. నేనే స్వయంగా తెలంగాణ అంతటా పర్యటిస్తాను. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుంది. ఎవరు ఏం చేసుకుంటారో చూసుకోండి" అంటూ తన రాజకీయ ప్రత్యర్థులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. తనను విమర్శిస్తున్న నాయకులు కనీసం ఆదిలాబాద్ అడవుల్లో కూడా పర్యటించి ఉండరని, తనకు తెలంగాణలోని ప్రతి మూల తెలుసని ఆయన అన్నారు. ఈ ప్రకటనతో తెలంగాణ రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.


## ఖద్దర్ ముసుగులో 'భవన మాఫియా'.. అధికారులపై దౌర్జన్యాలే అండగా అక్రమ దందా!

**అనుమతి రెండు.. అంతస్తులు ఆరు.. ఓయో హాస్టల్ ప్రమాదం ఒక హెచ్చరిక మాత్రమే.. అధికారులు కళ్లు తెరవకుంటే భారీ మూల్యం తప్పదు!**

**అక్రమ నిర్మాణాల అడ్డాగా అంజయ్య నగర్.. గాలి ఆడని గదులు, నీరు పోని డ్రైనేజీలు**

**శేరిలింగంపల్లి : జూన్ 2, (ప్రభాత ఉదయం)**





మాదాపూర్ సర్కిల్ పరిధిలోని అంజయ్య నగర్ డివిజన్ ఇప్పుడు పేలుడు కోసం ఎదురుచూస్తున్న టైం బాంబులా మారింది. నిబంధనల ప్రకారం రెండు అంతస్తులకు అనుమతి తీసుకుని, ఏకంగా ఆరు అంతస్తులు నిర్మిస్తున్నా అడిగే నాథుడే కరువయ్యాడు. చుట్టూ ఇంచు కూడా స్థలం వదలకుండా, కనీసం గాలి, వెలుతురు చొరబడకుండా నిర్మిస్తున్న ఈ 'డబ్బా భవనాలు' భవిష్యత్తులో పెను ప్రమాదాలకు సంకేతాలుగా మారుతున్నాయి. మొన్నటికి మొన్న అంజయ్య నగర్ ఓయో హాస్టల్‌లో జరిగిన అగ్ని ప్రమాదం స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. ఆ సమయంలో జనం ప్రాణభయంతో పరుగులు తీశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆ ప్రమాదం ఒక హెచ్చరిక మాత్రమేనని ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరవకపోతే భారీ మూల్యం తప్పదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రమాదాలను చూపించి... అందినంత దండుకుంటున్న 'దండుపాళ్యం బ్యాచ్'!**

అంజయ్య నగర్‌లో అక్రమ నిర్మాణాల వ్యవహారం శృతిమించిపోతోంది. ఒకపక్క భవనాలు ప్రమాదకరంగా మారుతుంటే, మరోపక్క ఆ ప్రమాదాలనే పెట్టుబడిగా మార్చుకుని రంగంలోకి దిగింది ఒక "అక్రమ నిర్మాణాల దండుపాళ్యం బ్యాచ్". ఈ ముఠాకు ఎలాంటి నిబంధనలు వర్తించవు చట్టాలంటే అసలే భయం లేదు. రాజకీయ ముసుగు వేసుకుని, తాము అధికార పార్టీకి చెందిన వారామని, తమ జోలికి వస్తే ఊరుకోబోమని టౌన్ ప్లానింగ్ అధికారులను సైతం బెదిరిస్తున్నట్లు సమాచారం. క్షేత్రస్థాయికి వెళ్లే సిబ్బందిని నోటికొచ్చినట్లు దూషిస్తూ విధులకు ఆటంకం కలిగిస్తున్నారు.

గత ఎన్నికల్లో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పనిచేసిన ఓ సంఘం నాయకుడు (మాజీ వార్డు మెంబర్) ఇప్పుడు ఎమ్మెల్యే పేరు చెప్పుకుని ఈ అక్రమ దందాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. సదరు నాయకుడిని ఎమ్మెల్యే ఎప్పుడో పక్కన పెట్టిన విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్తపడుతూ అధికారులను దాబాయిస్తూ తన అనుచరులతో కలిసి అక్రమ నిర్మాణాల సామ్రాజ్యాన్ని నడుపుతున్నాడనే ప్రచారం జోరుగా సాగుతోంది.

**౦6సర్కిల్ అవినీతి అనకొండ.. 'స్లాబ్‌కు ఒకటిన్నర' ఇవ్వాల్సిందే!**

సర్కిల్ లో ప్రధాన అధికారి తనకు ప్రతి స్లాబ్‌కు లక్షన్నర రూపాయలు ఇవ్వాల్సిందేనని బహిరంగంగానే డిమాండ్ చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉదయం శానిటేషన్ పనుల పర్యవేక్షణ పేరుతో గల్లీ గల్లీ తిరుగుతూ అక్రమ నిర్మాణాల ఫోటోలు సేకరిస్తారు. సాయంత్రం కాగానే ఆ ఫోటోలను ఎస్ఆర్పీలకు చూపించి, భవన యజమానులతో బేరసారాలు సాగించాల్సిందిగా పురమాయిస్తారు.

అంజయ్య నగర్ డివిజన్‌లోని అక్రమ నిర్మాణదారులు తాము అధికార పార్టీ అని చెబితే. "అధికార పార్టీ గిదిగార పార్టీ జాంతానై.. నా వాటా నాకు ముట్టాల్సిందే" అంటూ సదరు అధికారి భయపెడుతున్నట్లు టాక్. ప్రస్తుతం ఓ మధ్యవర్తి ఈ అవినీతి అధికారికి, అక్రమ నిర్మాణదారులకు మధ్య రాయబారాలు నడుపుతూ సెటిల్‌మెంట్లు చేస్తున్నట్లు సర్కిల్‌లో జోరుగా ప్రచారం సాగుతోంది.

**యజమానులకు కుచ్చు టోపి!**

"కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడింది" అన్న చందంగా తయారైంది ఇక్కడి భవన యజమానుల పరిస్థితి. అక్రమ నిర్మాణదారులు ఇంటి యజమానులను కూడా దారుణంగా మోసం చేస్తున్నారు. "అధికారులను మేము మేనేజ్ చేస్తాం, మాకు డబ్బులు ఇవ్వండి"అని నమ్మబలికి యజమానుల దగ్గర భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారు. తీరా చూస్తే, అధికారులకు రూపాయి కూడా ఇవ్వకుండా మొత్తం తామే మింగేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇటు దళారులను నమ్మి డబ్బులు పోగొట్టుకుని, అటు నిబంధనలు ఉల్లంఘించి నోటీసులు ఎదుర్కొంటూ యజమానులు ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.

**ఏసీపీ ఒక్కరే.. పర్యవేక్షణ సున్నా!**

మాదాపూర్, కూకట్‌పల్లి వంటి భారీ సర్కిళ్లకు కలిపి ఒక్కరే ఏసీపీ ఉండటం అక్రమార్కులకు వరంగా మారింది. చైన్‌మెన్ల కొరత వల్ల క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకునే వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోయింది. అధికారుల అశక్తతను, సిబ్బంది కొరతను ఆసరాగా చేసుకుని భవన మాఫియా యథేచ్ఛగా రెచ్చిపోతోంది.

**బుల్డోజర్లు దిగాల్సిందే!**

కేవలం నోటీసులతో కాలయాపన చేయకుండా తక్షణమే అక్రమ నిర్మాణాలపై బుల్డోజర్లు నడపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అంజయ్య నగర్ ఒక ప్రమాదకరమైన 'కాంక్రీట్ జంగిల్'గా మారకముందే ప్రభుత్వం, సీఎంసీ కమిషనర్ కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**త్వరలోనే చర్యలు తీసుకుంటాం: ఏసీపీ సురేంద్ర రెడ్డి**

అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని మాదాపూర్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ సురేంద్ర రెడ్డి తెలిపారు. రెండు రోజుల్లో నిబంధనలు ఉల్లంఘించిన భవనాలకు నోటీసులు జారీ చేసి, కూల్చివేతలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి: మంత్రి శ్రీధర్ బాబు







**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 2 ()**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పోలీసులు గౌరవ వందనం సమర్పించగా, జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం మరియు రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరుల ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని అన్నారు. జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మరియు సాధించిన ప్రగతిని వివరించారు.

**అమరవీరుల కుటుంబాలకు సన్మానం**

తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబ సభ్యులను



మంత్రి ఆప్యాయంగా పలకరించి సన్మానించారు. ఉద్యమ అమరవీరుల వారి త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు.

**స్వయం సహాయక సంఘాలకు రూ.57.38 కోట్ల ఆర్థిక సహాయం**

జిల్లాలోని 672 స్వయం సహాయక సంఘాలకు రూ.57 కోట్ల 38 లక్షల విలువైన చెక్కును మంత్రి అందజేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ సంస్థల అభివృద్ధి పథకం కింద యాచారం మండలంలోని రెండు యూనిట్లకు రూ.4.27 లక్షల ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చి సభికులను ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబరిచిన చిన్నారులకు మంత్రి మెమెంటోలు అందజేసి అభినందించారు.

**అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులు**

అంతకుముందు కలెక్టరేట్ ఆవరణలోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, శంషాబాద్ డీసీపీ,అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, డీఆర్ఓ శారద తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...అమరవీరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

**ప్రభుత్వ శాఖల స్టాల్స్ సందర్శన**

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను మంత్రి సందర్శించి, శాఖల పనితీరు , ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, రాష్ట్ర గ్రంధాలయ సంస్థల చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి, డీఆర్ఓ శారద, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 30 నెలల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాం

మొదటి పేజీ తరువాయి...

ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో 2.36 కోట్ల టన్నుల పంట దిగుబడులు రావడం గర్వకారణమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతుల నుంచి చివరి గింజ వరకూ కొంటామని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న సాగు గణనీయంగా పెరిగినట్లు వెల్లడించారు. తెలంగాణ హక్కుల సాధన కోసం అన్ని వేదికల్లో పోరాడుతున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్‌కు తిరిగి ప్రాణం పోస్తున్నామని పేర్కొన్నారు. తుమ్మిడిహట్టి నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. మరోవైపు తెలంగాణ మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ఆడబిడ్డలను పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు రూ.లక్ష కోట్ల రుణాలిస్తామని తెలిపారు. ఇప్పటికే రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందజేశామ న్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలు రూ.10 వేల కోట్ల విలువైన ప్రయాణాలు సాగించారన్నారు. తెలంగాణ సాధన కోసం నిరుద్యోగ యువత పోరాటం చేసిందని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. ఉద్యోగ నియామక ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మరోవైపు పేదల జీవన స్థితిగతులు ఎలా ఉంటాయో తనకు తెలుసని తెలిపారు. అందుకే ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ.20,400 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నది ప్రభుత్వం లక్ష్యమని వెల్లడించారు. ఈ ఏడాది మూడున్న లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

## పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

**న్యూఢిల్లీ, జూన్ 2 (ప్రభాత ఉదయం)**


పెశ్చిమ ఆసియా (మిడిల్ ఈస్ట్)లో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరుకున్నాయి. లేబనాన్‌లో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత విస్తృతం చేయడాన్ని నిరసిస్తూ.. అమెరికాతో మధ్యవర్తుల ద్వారా జరుగుతున్న దౌత్యపరమైన చర్చలను ఇరాన్ సోమవారం రద్దు చేసుకుంది. ఈ మేరకు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ 'తస్నిమ్' ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమ ఆసియాలో యుద్ధాన్ని ముగిం చడానికి జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు పూర్తిగా స్తంభించి పోవడంతో ఇరాన్ చర్చల బృందం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సదరు వార్తా సంస్థ పేర్కొంది. ఈ చర్చల నిలిపివేతపై ఇరాన్ ప్రతినిధులు స్పందిస్తూ.. "లెబనాన్‌లో ఇజ్రాయెల్ నిరంతరం సాగిస్తున్న ఆకృత్యాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. కాల్పుల విరమణ ఒప్పందానికి లెబనాన్ అంశం ఒక ముఖ్యమైన ముందస్తు షరతు. కానీ ఇప్పుడు లెబనాన్‌తో సహా అన్ని రంగాలలోనూ ఈ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించింది.

## ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయాలి: కలెక్టర్ నారాయణరెడ్డి

**జూన్ 4,6,8,10 తేదీలలో నుంచి గ్రామ సభలు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 2 (ప్రభాత ఉదయం)**

జిల్లాలో గ్రామ సభలు, వార్డు సభలను విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతోపాటు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్ఓలు), ఎంపీడీఓలు, వ్యవసాయ, పంచాయతీరాజ్, మున్సిపల్, పౌర సరఫరాలు తదితర శాఖల అధికారులతో పర్యావరణ వారోత్సవాలు, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, గ్రామ సభలు -- వార్డు సభల నిర్వహణ, ప్రత్యేక విస్తృత పునర్విమర్శ (ఎస్ఐఆర్), రైతు నమోదు, ఘన వ్యర్థాల నిర్వహణ, వర్షాకాల సన్నాహాలు, ధాన్యం సేకరణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జూన్ 4, 6, 8, 10 తేదీలలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ పరిధిలోని వార్డులలో గ్రామ సభలు, వార్డు సభలను విస్తృత స్థాయిలో నిర్వహించాలని తెలిపారు. ప్రతి సభను సంబంధిత సీనియర్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించాలని, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపడుతున్న కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామస్థాయి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించే వేదికగా గ్రామ సభలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రత్యేక విస్తృత పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి అధికారి చురుకుగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాల సవరణ, నవీకరణ, కొత్త



ఓటర్ల నమోదు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల తొలగింపు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జరుగుతున్న మ్యాపింగ్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సభలు, వార్డు సభలలో మ్యాపింగ్ ప్రక్రియపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలు అక్కడికక్కడే తమ వివరాలను నమోదు చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) ప్రతి సభలో తప్పనిసరిగా పాల్గొని ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని, మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. రైతు నమోదు కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో చేపడుతోందని, జిల్లాలోని ప్రతి రైతు వివరాలు నమోదు అయ్యేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా నమోదు పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు, సబ్సిడీలు, బీమా, మార్కెటింగ్ అవకాశాలు నమోదు ఆధారంగానే అందుబాటులోకి వస్తాయని రైతులకు వివరించాలని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలు ముందస్తు సన్నాహాలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు ప్రాంతాలు, చెరువులు, వాగులు, కాలువల పరిస్థితిని సమీక్షించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో డ్రైనేజీల శుభ్రత, నీటి నిల్వలు ఏర్పడకుండా చర్యలు, గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటి పారుదల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సమీక్షిస్తూ, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని ఐదు రోజులలోగా మిల్లులకు తరలించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం తరలింపునకు అవసరమైన రవాణా వాహనాలను అందుబాటులో ఉంచి ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలిగించే విధంగా నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యావరణ వారోత్సవాల సందర్భంగా జిల్లాలో మొక్కల నాటకం, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, నీటి సంరక్షణ, పరిశుభ్రత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణను గ్రామాలు, పట్టణాల్లో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. చెత్త వేరు చేసే విధానం, తడి-పొడి వ్యర్థాల నిర్వహణ, కంపోస్టింగ్ యూనిట్ల వినియోగం, స్వచ్ఛ గ్రామాలు -- స్వచ్ఛ పట్టణాల లక్ష్య సాధనపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. గ్రామ సభలు, వార్డు సభలలో ప్రతి ఒక్కరినీ భగస్వామ్యం చేయాలని సూచిస్తూ, గ్రామ సభలు, వార్డు సభల ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని అభివృద్ధి ప్రణాళికల్లో ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఈఆర్ఓలు, మండల వ్యవసాయ శాఖాధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల పునాదుల మీద కాంగ్రెస్ పాలన..

### జీహెచ్ఎంసీ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేద్దాం..

### రాష్ట్రంలో ప్రజాపాలనను గాలికొదిలి దోపిడీకి పాల్పడుతున్న కాంగ్రెస్..

### బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

### కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు ఎస్.వెంకటేష్





**రాజేంద్రనగర్,జూన్02(ప్రభాత ఉదయం)**

అరవై ఏళ్ల సుదీర్ఘ పోరాటాలు,ఎందరో విద్యార్థులు,యువకుల అమరత్వానికి ప్రతీక తెలంగాణ రాష్ట్రం స్వప్నమని, నీళ్లు,నిధులు,నియామకాలు అనే నినాదంతో సాగిన మలిదశ ఉద్యమంలో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సాధ్యమైందని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.ఎంతో మంది అమరులు ప్రాణాలర్పించడంతో స్వరాష్ట్రం సిద్ధించిందని వివరించారు.ఆ అమరవీరుల బలిదానాలు ఎన్నటికీ మరువలేనివని వ్యాఖ్యానించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాటేదాన్ డివిజన్ పరిధిలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు కాటేదాన్ డివిజన్ మెహిఫిల్ హోటల్ బొడ్రాయి వద్ద జాతీయ జెండాతో పాటు బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటెష్ మాట్లాడుతూ...ఉద్యమ రథసారథి కేసీఆర్ అచెంచల నాయకత్వం వల్లే తెలంగాణ కల సాకారమైందన్నారు.తెలంగాణ తెచ్చేదో–కేసీఆర్ సచ్చేదో అంటూ ఆయన ప్రాణాలను సైతం పణంగా పెట్టి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష దేశ రాజధాని ఢిల్లీ పీఠాన్ని కదిలించిందన్నారు.కేసీఆర్ రాజకీయ చతురత,వ్యూహాలు,అలుపెరగని పోరాటం వల్లే పార్లమెంట్‌లో బిల్లు పాసై తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందన్నారు.అమరవీరుల ఆశయాల సాధన కోసం,కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం మనమంతా పునరంకితం కావాలని ఆయన ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్,రమేష్ ముదిరాజ్,లక్ష్మిరాజ్,రాము యాదవ్,రాఘవేందర్ యాదవ్,రాజేష్ యాదవ్,మైసిరెడ్డి,నరేష్,చికెన్ రాజు,అప్కో రాజు,వెంకటరమణ,సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,సలీమ్,బాల్ రాజు,భాస్కర్,రాజు,గోపాల్ నాయక్,ఆర్ కుమార్,గురుస్వామి,సరిత మహేష్,సుగుణ,పద్మ,రాజ్ కుమార్,చిరంజీవి,ప్రవీణ్,అశోక్,రామస్వామి,అనిల్,రామకృష్ణ,సంతు,శివ,కృష్ణ ముదిరాజ్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## స్వరాష్ట్రం తెలంగాణా సాధించిన ప్రగతి ఫలాలని భవిష్యత్ తరాలకి అందించాలి

### వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి అల్దాస్ జానయ్య

**రాజేంద్రనగర్,జూన్02(ప్రభాత ఉదయం)**

తెలంగాణా 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగాయి.తొలుత ఉపకులపతి అల్దాస్ జానయ్య ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.తర్వాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.సుమారు యాభై ఏళ్ళుగా అనేక మంది నాయకత్వంలో వివిధ రూపాలుగా సాగిన ఉద్యమం కారణంగా 13ఏళ్ల క్రితం తెలంగాణా ఏర్పాటు సాకారం అయిందని జానయ్య అన్నారు.తెలంగాణా ప్రజలు అందరూ స్వేచ్చ వాయువులు పీలుస్తూ వ్యవసాయం సహా అన్ని రంగాలలో ప్రగతి ఫలాలు అనుభవిస్తున్నారని జానయ్య వివరించారు.ఈ అభివృద్ధి ఫలాలని భవిష్యత్ తరాలకి అందించాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందని జానయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్ విద్యాసాగర్, విశ్వవిద్యాలయ అధికారులు,బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ సాధనలో బిజెపి కీలక పాత్ర

### బీజేపీ గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్చార్జ్ వై.శ్రీధర్

**రాజేంద్రనగర్,జూన్02(ప్రభాత**

)తెలంగాణ రాష్ట్ర సాధనలో బీజేపీ పార్టీ ఎంతో కీలకమైందని,నాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ మెడలు వంచడంలో కీలకంగా వ్యవహరించడం జరిగిందని బీజేపీ గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్చార్జ్ వై.శ్రీధర్ అన్నారు.మంగళవారం తెలంగాణ 12వ సంవత్సరం ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పున్నమోని మల్లేష్ యాదవ్,ఎస్ఐఆర్ జోనల్ ఇంచార్జ్ సోల్కర్ రెడ్డి,డాక్టర్ వి.శ్రీరాములు,కోరని క్రాంతి,బండారు బాలకృష్ణ,హరికృష్ణ,పి.రవీందర్,గుడిసె యాదయ్య, ఈ.వేణుగోపాల్,సరితా రెడ్డి,పద్మావతి,కవిత,జంగయ్య,శశిధర్,పెంటయ్య పాల్గొన్నారు.



నార్మ్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం ను కలిసి వినతి పత్రం అందచేస్తున్న బీజేపీ గోల్కొండ గోషామహల్ జిల్లా ఇంచార్జీ వై శ్రీధర్, తదితరులు

## నార్మ్‌లో నుంచి రాకపోకలకు అనుమతులు ఇవ్వాలి

**బుద్వేల్, జూన్ 2 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమి ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) లోనుంచి బెంగుళూరు జాతీయ రహదారి కి వెళ్లడానికి అవకాశం కల్పించాలని కోరుతు మంగళవారం స్థానిక ప్రజల తో కలసి బీజేపీ నాయకులు వై.శ్రీధర్ నార్మ్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం కు వినతి పత్రం అందజేశారు. యాభై సంవత్సరాలుగా నార్మ్ గేటు నుంచి రాకపోకలు ఉండేవని, స్థానికులకు నార్మ్ లో నుంచి వెళ్లడానికి అవకాశం కల్పిస్తుండేవారని గుర్తు చేశారు. గేట్లు మూసివేసి స్థానికులకు వెళ్లడానికి అవకాశం కల్పించకపోవడంతో చుట్టు పది కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తుం దన్నారు. రాజేంద్రనగర్, బుద్వేల్, ప్రేమావతిపేట్, శివరాంపల్లి పరిసర బస్తీల ప్రజలు స్థానికంగా ఉన్న వివిధ సంస్థలకు వెళ్లాలన్నా, శంషాబాద్ మార్కెట్కు, బెంగుళూరు జాతీయ రహదారికి, పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లాలన్నా ఇబ్బందిగా ఉందన్నారు. అలోచించి ఈ రహదారి గూండా వెళ్లడానికి అవకాశం కల్పించాలని కోరారు. దానికి నార్మ్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించి ఆలోచించి నిర్ణయం తీసుకుం టామని హామీ ఇచ్చారని శ్రీధర్ తెలిపారు. నార్మ్ డైరెక్టర్ ను కలసిన వారిలో నాయకులు పి మల్లేశ్ యాదవ్, పి రాజశేఖర్ రెడ్డి, హరిక్రిష్ణ, పి రవీందర్, ఈ వేణుగోపాల్, గుడిసె యాదయ్య, పెంటయ్య, కవిత, పద్మావతి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## టాసా ఏర్పడి ఏడాది పూర్తి

### వైస్ ఛాన్సలర్ తో కలసి కేక్ కట్ చేసిన టాసా ప్రతినిధులు

**బుద్వేల్, జూన్ 2 (ప్రభాత ఉదయం) :**



టాసా ఏర్పాటై ఒక సంవత్సరం కావస్తున్న సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తో కేక్ కట్ చేయిస్తున్న టాసా ప్రతినిధులు

తెలంగాణ అగ్రికల్చర్ సైంటిస్ట్ అసోసియేషన్ (టాసా) ఏర్పాటై సంవత్సరం కావస్తున్న సందర్భంగా సోమవారం రాత్రి ఆ సంఘం ప్రతినిధులు వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తో కలసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా టాసా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ పవన్ చంద్రా రెడ్డి, డాక్టర్ సల్లా సౌజన్య లు మాట్లాడుతూ, సంవత్సరం క్రితం వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న శాస్త్రవేత్తలు ఎన్నికలలో తమను గెలిపించారని, అప్పటి నుంచి శాస్త్రవేత్తల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టాసా ఉపాధ్యక్షులు డాక్టర్ జె కమలాకర్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ రమేశ్, కోశాధికారి డాక్టర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు







**రాజేంద్రనగర్,జూన్02(ప్రభాత ఉదయం)**

ఎంతో మంది త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రమని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి వ్యాఖ్యానించారు.12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను హైదర్ గూడ చౌరస్తాలో నిర్వహించారు.అందులో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జాతీయ జెండా ఎగురవేశారు.అందులో భాగంగా ప్రజలందరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొలన్ సుభాష్ రెడ్డి,మోంఢ్ర కొమురయ్య,కొంగళ్ళ బుచ్చయ్య,సోమారం రవీందర్,బర్ల మల్లారెడ్డి,సోమారం రాజ్ కుమార్,కొండమీది హరినాథ్,కొలన్ సుధాకర్ రెడ్డి,రావుల జంగయ్య,బీట్కూరి హరినాథ్,సనివెల్లి జయానంద్ రెడ్డి,నల్లింగ్ రమేష్, శెట్టి గారి నరేందర్, యం.బాలసుబ్రమణ్యం, యూ. శ్రీకాంత్,సాబాధ విజయ్ కుమార్,కాకులారం కృష్ణ,గొరిగే రాజు,మ్యాడం రాము,ఆర్.సదానంద్,పొట్ట అనిల్,దాంచెట్టి రాజేష్,రవీందర్ గౌడ్,నల్లింగ్ అజయ్,రాజేష్ కుమార్,సురేష్ భాటి,గట్టగోని మధు,కన్నయ్య లాల్,యువకులు అందరూ కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు.

**ఎర్ర బోడ లో...**

హైదర్ గూడ డివిజన్ పరిధిలోని ఎర్ర బోడ లో బిజెపి ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలకు బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ఎన్ మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో బిజెపి కీలక భూమిక పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి షాబాద్ విజయకుమార్, మహిళా మోర్చా కార్యదర్శి మేకల వనితారెడ్డి, నాయకురాలు నాగమణి, సిద్దేశ్వర్, సీనియర్ పాత్రికేయులు బాలసుబ్రమణ్యం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు..

**రాజేంద్రనగర్,జూన్02(ప్రభాత ఉదయం)**

అనేక మంది అమరుల త్యాగాలు,ప్రజల పోరాటాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పుస్తకాలు నర్సింగరావు,మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డిలు అన్నారు.తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్ దగ్గర సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు పుస్తకాల నర్సింగరావు ముఖ్యఅతిథిగా హాజరై జెండావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగి,పేదలు,

రైతులు,కార్మికులు,యువత,విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం పనిచేయాలని వారు కోరారు.రాష్ట్రంలోని సహజ వనరులు ప్రజల సంక్షేమానికి వినియోగించబడాలని,ఉపాధి అవకాశాలు పెంపొందించడంతో పాటు సామాజిక న్యాయం,సమాన అభివృద్ధి సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జె ఆనంద్ గౌడ్,మండల సహాయ కార్యదర్శి జె విజయనంద్ గౌడ్,సిపిఐ మండల కార్యాలయం కార్యదర్శి జీ సత్యం,భారత జాతీయ మహిళా సమైక్య రాజేంద్రనగర్ మండల అధ్యక్షురాలు మునీశ్వరి,ఏఐటీయూసీ మండల అధ్యక్ష,కార్యదర్శులు ఎండీ సలీం సయ్యద్ ఖాజా,సిపిఐ శాఖ కార్యదర్శులు సిహెచ్ నర్సిరెడ్డి,జే సదానంద గౌడ్,పాండు,సాబీర్,వాణి,హుస్సేన్, అలీ,సుశీల, నాగార్జున చారి,శ్రీను,రవి,ప్రభాకర్, నాగరాజు,గంగారం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలతోనే రైతుల ఆదాయం పెంపు..

### తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజి రెడ్డి





**రాజేంద్రనగర్,జూన్02(ప్రభాత ఉదయం)**

గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని జిల్లాలలో రైతుల తలసరి ఆదాయం ఎక్కువగా ఉండడానికి ప్రధాన కారణం ఉద్యానపంటల సాగేనని,అదే భూమికగా రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఉద్యాన పంటల సాగు పెంపుతో రైతుల తలసరి ఆదాయం పెరుగుతుందని శ్రీకొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు.ములుగులోని వర్సిటీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...విద్యార్థులు ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్ మెరుగుపరుచుకుంటే మెరుగైన భవిష్యత్తు ఉంటుందని అన్నారు.వారానికి రెండు రోజులు విద్యార్థులు నేరుగా రైతుల పొలాల్లోనే ఉండటం వల్ల పూర్తిస్థాయిలో సాగులో మెలకువలు నేర్చుకుంటారని,తద్వారా నైపుణ్యత పెరుగుతుందని అన్నారు.శాస్త్రవేత్తలు,విద్యార్థులు గ్రామాలను దత్తత తీసుకొని వాటి అభివృద్ధి చేయంగా పని చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ రాజి రెడ్డి కోరారు.ఈ సందర్భంగా ప్రాంగణంలో కొండ లక్ష్మణ్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి సత్కరించారు. జాతీయ జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.భగవాన్,డీన్ ఆఫ్ హార్టికల్చర్ మరియు డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్.జె.చీనా నాయక్,యూనివర్సిటీ కన్సల్టెంట్ డాక్టర్ కె. వీరాంజనేయులు,డాక్టర్ జి.పి.సునందిని,పరిశోధన సంచాలకులు డా.డి.లక్ష్మీనారాయణ,యూనివర్సిటీ లైబ్రేరియన్ డా.ఎం.రాజశేఖర్,డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎన్. శ్రీనివాసన్,టెక్నికల్ సెక్రటరీ డా.పిడిగం సైదయ్య, ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ డాక్టర్ డి.విజయ,మరియు బోధన,బోధనేతర,విద్యార్థులు,అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ :

**బుద్వేల్, జూన్ 2 (ప్రభాత ఉదయం)**



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, తదితరులు

తెలంగాణ రాష్ట్ర 13 వ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి ప్రేమదాస్ గౌడ్, పలుగుచెరువు మహేష్, సామ ఇంద్రపాల్ రెడ్డి, కె ఎస్ దయానంద్, ఎన్ ధనుంజయ , సరికొండ వెంకటేష్, రగడంపల్లి శ్రావణ్, ముజామిల్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**కార్యాలయం లో జాతీయ జెండా ఎగురవేసిన ఎస్ ఈ లు శ్రీరామ్మోహన్, చంద్రశేఖర్ లు**

**మెహదీపట్నం, జూన్ 2 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు విద్యుత్ రాజేంద్రనగర్, సైబర్ సిటీ సర్కిల్ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం మెహిదీపట్నం నానల్ నగర్ చౌరస్తాలో గల రాజేంద్రనగర్, సైబర్ సిటీ సర్కిల్ కార్యాలయాలలో ఎస్ ఈ లు శ్రీరామ్మోహన్, చంద్రశేఖర్ లు జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎస్ ఈ లు శ్రీరామ్మోహన్, చంద్రశేఖర్ లు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలకు నిరంతర, నాణ్యమైన




విద్యుత్తు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ల ఎస్ ఏ ఓ లు రవికుమార్, రవీందర్, ఏవోలు




మురళి గౌడ్, రజాక్, నాగేశ్వర్ రెడ్డి,డి ఈ లు భాస్కరరావు, రాంబాబు, సాయి గణేష్, ఏ డి ఈ లు రాజేందర్, చరణ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశంసాపత్రాలు అందుకున్న పోలీస్ అధికారులు







**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 2(ప్రభాత ఉదయం):**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని పోలీస్ శాఖల్లో పని చేస్తున్న అధికారులకు అవార్డులతో పాటు ప్రశంసా పత్రాలను మంగళవారం తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా ఎస్పి శ్రీనివాసరావు, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, వాల్మీకి బోయ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ప్రశంసాపత్రం అందుకున్న వారిలో గద్వాల డీఎస్పీ వై.మొగులయ్య, గద్వాల సీఐ టి.శ్రీను,అలంపూర్ సీఐ ప్రదీప్, గద్వాల రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ , ఇటిక్యాల ఎస్ఐ రవి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**బొల్లారంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం**

**పటాన్ చెరు, జూన్ 2 (ప్రభాత ఉదయం):**

పేదల కళ్ళలో ఆనందం చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఆరు గ్యారంటీ పథకాల అమలుతో తెలంగాణ స్వర్ణ యుగంలా మారుతుందని మాజీ కౌన్సిలర్ సంతోషా లక్ష్మారెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి అన్నారు. బొల్లారం డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్లును స్థానిక మాజీ కౌన్సిలర్ సంతోషా లక్ష్మారెడ్డితో కలిసి చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పఠాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పేదలకు పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి అవడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ



ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. లబ్ధిదారులు తమ సొంత ఇంటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి , దామోదర్ రాజనర్సింహాలకు, మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు , పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్లకు బొల్లారం డివిజన్ ప్రజల తరుపున సంతోషా లక్ష్మారెడ్డి , చంద్రారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యారగాన శ్రీదేవి అనే



లబ్ధిదారురాలికి గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ నర్సింలు, శానిటేషన్ ఇంచార్జ్ వినోద్, ఇందిరమ్మ హౌసింగ్ కమిటీ మెంబర్ శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్, ఏ.ఈ అభిషేక్, ప్రదీప్ కుమార్, ఆలీ, మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు మూర్తి, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలు సాకారమైన రోజు

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరులో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**

**అమరవీరులకు ఘన నివాళి**

**పటాన్ చెరు, జూన్ 2 ( ప్రభాత ఉదయం):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని పటాన్చెరు డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి సమీపంలో గల తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సమీపంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు మలిదశ ప్రత్యేక తెలంగాణఉద్యమం చేపట్టి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలు సాకారం చేశారని అన్నారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు



పటాన్చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమ రంగాలలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రాణాలతో చెలగాటమాడితే ఉపేక్షించేది లేదు


**అర్ధరాత్రి బెల్ట్ షాపులపై పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఉక్కుపాదం!**

**మహిళల కన్నీటి విజ్ఞప్తిపై తక్షణమే స్పందన.**

**ఎక్సైజ్ అధికారుల అలసత్వంపై తీవ్ర ఆగ్రహం.. ఉన్నతాధికారులకు ఫిర్యాదు.**

**శేరిలింగంపల్లి ,జూన్ 2, (ప్రభాత ఉదయం)**

మద్యం మహమ్మారితో పేద కుటుంబాలు చిన్నభిన్నమవుతుంటే.. విచ్చలవిడి బెల్ట్ షాపులతో కాలనీల ప్రశాంతత విచ్ఛిన్నమవుతుంటే చూస్తూ ఊరుకోను. ప్రజల ఆరోగ్యంతో, ప్రాణాలతో చెలగాటమాడేవారు ఎంతటి వారైనా సరే చట్టం ముందు నిలబెట్టాల్సిందే అని గౌరవ పీఏసీ చైర్మన్ శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ హెచ్చరించారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న నకిలీ మద్యం బెల్ట్ షాపుల దందాపై ఆయన ఉక్కుపాదం మోపారు. గోకుల్ ప్లాట్స్ కాలనీలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి, నకిలీ మద్యం విక్రయిస్తూ కాలనీ వాతావరణాన్ని పాడుచేస్తున్నారని దీనివల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక మహిళలు ఆరెకపూడి గాంధీ మొరపెట్టుకున్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యపై తక్షణమే స్పందించిన గాంధీ ఏమాత్రం ఆలస్యం చేయకుండా అర్ధరాత్రి సమయంలో స్వయంగా కాలనీకి చేరుకున్నారు. బెల్ట్ షాపుల నిర్వాహకులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, ఎక్సైజ్, పోలీస్ అధికారులను రప్పించి వారిని పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ గారు మాట్లాడుతూ ఇంత



గోకుల్ ప్లాట్స్ కాలనీలో స్వాధీనం చేసుకున్న మద్యం.

బహిరంగంగా అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో కల్తీ మద్యం తాగి సుమారు 18 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన ఉదంతాన్ని గుర్తు చేస్తూ ఇప్పటికీ అధికారులలో నిర్లక్ష్యం వీడకపోవడం అత్యంత విచారకరమన్నారు. అలసత్వం ప్రదర్శిస్తున్న అధికారుల తీరును ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నాకు ప్రజల ఆరోగ్యం, వారి భద్రత, కాలనీల ప్రశాంతతే ముఖ్యం. విచ్చలవిడి బెల్ట్ షాపుల వల్ల పేద కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సర్వస్వం కోల్పోతున్నాయి. ఇలాంటి అరాచకాలను సహించే ప్రసక్తే లేదని చెప్పారు. బెల్ట్ షాపుల నిర్వాహకులపై చట్టపరమైన, కఠిన చర్యలు తీసుకుకోవాలని కోరారు.



# అసాంఘిక కార్యకలాపాలకు ఆవాసం ఆ వ్యవసాయ క్షేత్రం

**పటాన్ చెరు, జూన్ 2 (ప్రభాత ఉదయం):**

అసాంఘిక కార్యకలాపాలకు ఆవాసంగా ఆ వ్యవసాయ క్షేత్రం మారడంతో స్థానికులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. బొల్లారం డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ శివారు ప్రాంతంలో ఉన్న ఓ వ్యవసాయ క్షేత్రం లో ఇటీవల పంటలను సాగు చేయడం రైతులు విరమించుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో యువత అక్కడకు చేరుకుని ఆటలు ఆడటం ప్రారంభించారు. అంతవరకూ బాగానే ఉంది కానీ ఆటల మాటున కొందరు, ఆ ప్రాంతాన్ని అడ్డాగా చేసుకుని మరికొందరు గంజాయి సేవించడం నిత్యకృత్యంగా మారింది. ఆ ప్రాంతాన్ని అసాంఘిక కార్యకలాపాలకు ఆవాసంగా మార్చేశారు కొంతమంది వ్యక్తులు. దట్టమైన ముళ్ళచెట్ల మధ్య ఖాళీ ప్రదేశంలో కొందరు గంజాయి అమ్మకాలు జరుపుతుండగా, అదే ప్రదేశాన్ని అడ్డాగా చేసుకుని యువకులు గంజాయి సేవించడం అలవాటుగా మారింది. కొందరు అక్కడ మద్యం సేవించడం,పేకాట ఆడుతుండటం పరిపాటే. ఆ ప్రదేశానికి ఆనుకుని ఉన్న మరోచోట కొందరు వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు అటుగా వెళ్తున్న జనాలు చెబుతున్న మాట. ఇప్పటికే ఆ ప్రాంతంలో బాలాజీ నగర్ కు చెందిన ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మరణించిన విషయం అందరికీ తెలిసిందే. దానికి తోడు ఈ ప్రాంతానికి అతి సమీపంలో గత వారం ఓ వివాహిత దారుణ హత్యకు గురైంది. నిత్యం పలు పరిశ్రమల్లో పనిచేసేందుకు ఆ ప్రాంతానికి సమీపంగా ఎంతోమంది మహిళలు, పురుషులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇటీవల కాలంలో ఈ అసాంఘిక కార్యకలాపాలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో అటుగా వెళ్ళేందుకు స్థానికులు భయభ్రాంతులకు గురౌతున్నారు. స్థానిక రైతులకు చెందిన ఈ వ్యవసాయ క్షేత్రాన్ని ఎవరూ పట్టించుకోవడం వల్ల ఇలాంటి అసాంఘిక శక్తులు పేట్రేగిపోతున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి ఈ ప్రాంతంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెట్టి, ఆయా కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలని సర్వత్రా కోరుతున్నారు.



# జాంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పాఠశాలలో జాతీయ జెండా ఎగరవేసిన హెచ్ఎం రేవతి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 2(ప్రభాత ఉదయం):**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం ధరూర్ మండలం జాంపల్లి గ్రామంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం రేవతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణి చేశారు. అంతకుముందు మహనీయుల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళ్ళులర్పించారు.



మియాపూర్ లోని దీప్తి శ్రీనగర్ చౌరస్తాలో జెండా ఆవిష్కరించిన కసిరెడ్డి భాస్కర్ రెడ్డి.

# స్వార్థపరుల బారినుండి తెలంగాణను కాపాడుకుందాం: 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి

**నీళ్లు, నిధులు, ఉద్యోగాలు స్థానికులకే దక్కాలి**

**మలిదశ పోరాటానికి యువత, విద్యార్థులు నడుం బిగించాలి**

**దీప్తిశ్రీనగర్ సర్కిల్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు**

**శేరిలింగంపల్లి : జూన్ 2,(ప్రభాత ఉదయం)**

త్యాగాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని స్వార్థపరుల బారి నుండి కాపాడుకొని స్వయం సమృద్ధి ధ్యేయంగా మలిదశ పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ఉద్యమకారుడు 'జనం కోసం' సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి పిలుపునిచ్చారు. దీప్తిశ్రీనగర్ చౌరస్తాలో స్థానిక తెలంగాణ వాదులు ఏర్పాటు చేసిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల కార్యక్రమానికి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కసిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ ఏ లక్ష్యాల కోసమైతే ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడామో, ఆ నీళ్లు, నిధులు, నియామకాలు స్థానికులకే దక్కడం ప్రథమ ప్రాధాన్యత కావాలన్నారు. తెలంగాణ వనరులు స్థానికులకే చెందాలనే ఆకాంక్ష నెరవేరడం కోసం యువత, విద్యార్థులు, సబ్బండ వర్గాలు తిరిగి ముందుకు వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. 1969 తెలంగాణ ఉద్యమంలో జైలుకు వెళ్లిన సీనియర్ ఉద్యమకారుడు హన్మంత్ రావు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎంతో శ్రమించి సాధించుకున్న తెలంగాణలో వనరులు మళ్లీ పరుల బారిన పడకుండా కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ తెగించి నిలబడాలన్నారు. అనంతరం మాజీ సైనికుడు తెలంగాణ వాది నాగం రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా స్థానికేతరులు ఇక్కడి చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని ఇలాంటి అక్రమాలను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు జెండా ఆవిష్కరణ అనంతరం అందరూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముందు స్థానికులు భారీ ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకుంటూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అశోక్ వర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కర్లపూడి రాఘవేందర్ రావు, శివకుమార్ వర్మ, బాలు, సురేష్, నాగరాజులతో పాటు దీప్తిశ్రీనగర్ కాలనీవాసులు, స్థానిక వ్యాపార వర్గాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

## తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### ప్రజా కేంద్రిత పోలీసింగ్‌తో దేశానికి ఆదర్శంగా తెలంగాణ పోలీసులు: డైరెక్టర్ అభిలాష బిస్త్

**హైదరాబాద్, జూన్ 2(ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ పోలీస్ అకాడమీలో మంగళవారం సుదర్శన్ పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంత దిక్సూచిగా నిలిచిన ప్రొఫెసర్ కె. జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం ట్రైనీ అధికారులు నిర్వహించిన కవాతు ఆకట్టుకుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ అభిలాష బిస్త్, ఐపీఎస్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం



అనేది అనేక మంది విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు, మేధావులు మరియు ఉద్యమకారులు చేసిన త్యాగాలు, పోరాటాలు, ఆకాంక్షల ఫలితంగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో సాగిన ఉద్యమం భారతదేశ చరిత్రలో ఒక విశిష్ట అధ్యాయమని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగా, తెలంగాణ పోలీస్ శాఖ కూడా ఆధునికీకరణ, సాంకేతికత వినియోగం, మౌలిక సదుపాయాల కల్పన, మానవ వనరుల అభివృద్ధి వంటి అంశాల్లో విశేష పురోగతి సాధించిందని తెలిపారు.తెలంగాణ పోలీసులు అమలు చేస్తున్న "పీపుల్ సెంట్రిక్ పోలీసింగ్" "ఫ్రెండ్లీ పోలీసింగ్" విధానాలు ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేశాయని, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పుతూ సేవా దృక్పథంతో పనిచేయడం వల్ల దేశవ్యాప్తంగా తెలంగాణ పోలీసులకు ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు.

"ప్రజలే మన క్లయింట్లు. ప్రజల పట్ల మర్యాద, మానవత్వం, సహానుభూతి మరియు వృత్తి నైపుణ్యంతో వ్యవహరించడం ప్రతి పోలీసు అధికారి బాధ్యత" అని ఆమె అన్నారు.

ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఆర్థిక నేరాలు వంటి కొత్త సవాళ్లు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ పోలీస్ అకాడమీ అత్యాధునిక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. వివిధ స్థాయిల పోలీసు అధికారులకు నాణ్యమైన శిక్షణ అందించడం ద్వారా దేశంలోని ఉత్తమ పోలీసు శిక్షణా సంస్థలలో తెలంగాణ పోలీస్ అకాడమీ ఒకటిగా నిలిచిందని పేర్కొన్నారు. ట్రైనీ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, "తరగతి గదిలో నేర్చుకునేది పునాది మాత్రమే. నిజమైన అనుభవం క్షేత్రస్థాయిలో విధులు



నిర్వహించే సమయంలో లభిస్తుంది. ప్రతి సవాల్‌ను నేర్చుకునే అవకాశంగా మలుచుకొని ప్రజలకు ఆదర్శవంతమైన పోలీసు అధికారులుగా ఎదగాలి" అని సూచించారు.యూనిఫాం అనేది కేవలం అధికారానికి ప్రతీక మాత్రమే కాదని, ప్రజల భద్రత, విశ్వాసం, సేవా బాధ్యతలకు చిహ్నమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో పాటు మానవీయ విలువలు, కరుణ కూడ సమానంగా అవసరమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా విశిష్ట సేవలను గుర్తించి అసిస్టెంట్ డైరెక్టర్ టి. భరత్‌కు ఉత్తమ సేవా పతకం, అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ గురవయ్యకు సేవా పతకం, రిజర్వ్ కానిస్టేబుల్ శివకు సేవా పతకాలను డైరెక్టర్ ప్రదానం చేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ చేతన, ఐపీఎస్, డి. మురళీధర్, ఐపీఎస్, జి. కవిత, వెంకటేశ్వర్లు, కె.ఆర్.కె. ప్రసాద్, శ్రీరామమూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్లు నాగేశ్వరరావు,శ్రీనివాసరెడ్డి, రాంబాబు, భరత్, ఇండోర్ , ఔట్‌డోర్ ఫ్యాకల్టీ సభ్యులు, అకాడమీ అధికారులు, సిబ్బంది, ట్రైనీ అధికారులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.



## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గగన్‌పహాడ్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్రం వేడుకలు

**రాజేంద్రనగర్, జూన్ 2 (ప్రభాత ఉదయం)**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గగన్‌పహాడ్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి ధర్మారెడ్డి, శీలం తిరుపతి రెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య, తలారి శ్రీశైలం, కోరాని రవీందర్, సూర్యం, దుర్గేష్, నాగేష్, ప్రవీణ్, హనుమాన్, ఎ. రవి, వెంకట్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, విజయ్, మల్లారెడ్డి, తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుని ఆవిర్భావ దినోత్సవ ప్రాముఖ్యతను గుర్తు చేసుకున్నారు.



## ప్రశంసాపత్రం అందుకున్న ఎంఏఓ రాజవర్ధన్ రెడ్డి

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని ఆయా శాఖల్లో పని చేస్తున్న అధికారులకు అవార్డులతో పాటు ప్రశంసా పత్రాలను మంగళవారం అందజేశారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విశేష కృషి చేసిన వ్యవసాయ, మహిళా, శిశు సంక్షేమ, విద్య, పంచాయతీరాజ్, ఎస్సీ అభివృద్ధి, యువజన క్రీడలు, వైద్య ఆరోగ్య, అటవీ, జిల్లా గ్రామీణాభివృద్ధి, పురపాలక, పరిశ్రమల, పోలీస్, తదితర శాఖల అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు. ఇందులో భాగంగా కేటిదొడ్డి మండలం వ్యవసాయ అధికారి రాజవర్ధన్ రెడ్డితో పాటు వివిధ మండాలల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, టెక్నికల్ అధికారులు, తదితరులు తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా ఎస్పి శ్రీనివాసరావు, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, వాల్మీకి బోయ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.



## జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఎగరవేసిన జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, జూన్ 2 (ప్రభాత ఉదయం)**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. మంగళవారం జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాసరెడ్డి జాతీయ జెండా ఎగరవేసి వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిసి లు సురేందర్ రెడ్డి, మల్లారెడ్డి, ఎస్ ఈ నరేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు నగదు బహుమతులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 2 (ప్రభాత ఉదయం)**




తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం పాతపాలెం గ్రామ జెడ్పీహెచ్ఎస్ లో ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం ఇటీవల పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 500పైగా మార్కులు సాధించిన పాతపాలెం జెడ్పీహెచ్ఎస్ నలుగురు విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మార్క శారదా జనార్దన్ శాలువాతో సన్మానించి,నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కేటిదొడ్డి మండలంలో 542 మార్కులు సాధించి మండల రెండవ స్థానంలో నిలిచిన స్వాతి అనే విద్యార్థికి □2,000, కే. పవన్ (535 ) కు రూ. 1,500, అఖిల (524 మార్కులు) రూ.1,000, వంశీ (524 ) రూ. 1,000 నగదు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అందించడం జరిగిందని అన్నారు.విద్యార్థులకు ఈ విధమైన ప్రోత్సాహక బహుమతులు అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల విద్యాభివృద్ధికి నిరంతరం సహకరించాలని గ్రామ సర్పంచ్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉపసర్పంచ్ దళాయి కృష్ణ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## 8వ బెటాలియన్ కొండాపూర్ లో మిన్నంటిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలు!

### మహనీయుల త్యాగాల ప్రతిరూపం తెలంగాణ: కమాండెంట్ యం. రామకృష్ణ

### ఘనంగా జాతీయ పతాకావిష్కరణ.. ఉత్తమ సేవ పతకాల ప్రదానం

**శేరిలింగంపల్లి : జూన్ 2, (ప్రభాత ఉదయం)**


8వ బెటాలియన్ ముువ్వన్నెల జెండా ఆవిష్కరిస్తున్న బెటాలియన్ కామాండెంట్ తోపాటు అధికారులు..

కొండాపూర్ లోని 8వ బెటాలియన్ లో 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా పండుగ వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బెటాలియన్ కమాండెంట్ యం. రామకృష్ణ పోలీస్ అధికారుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బెటాలియన్ సిబ్బందికి, ప్రజలకు ఆయన రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పతాకావిష్కరణ అనంతరం కమాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎంతో మంది మహనీయుల అమూల్యమైన త్యాగాల ప్రతిరూపం. వారి నిరంతర పోరాటాలు, ఉద్యమాల ఫలితంగానే నేడు మనం స్వరాష్ట్రాన్ని సాధించుకోగలిగామని కొనియాడారు. రాష్ట్ర పురోగతిలో పోలీస్ శాఖ పాత్రను గుర్తు చేస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క పోలీస్ అధికారి సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, సంఘ విద్రోహ శక్తుల పట్ల ఉక్కుపాదం మోపుతూనే సామాన్య ప్రజలకు న్యాయం చేకూరేలా ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

**ప్రభుత్వ పతకాల విజేతలకు ఘన సన్మానం:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్ఠాత్మక సేవా పతకాలను 8వ బెటాలియన్ కు చెందిన నలుగురు సిబ్బంది దక్కించుకోవడం విశేషం. పతకాలు సాధించిన హెడ్ కానిస్టేబుల్ బి. బాలు, ఎం. నాగేశ్వర రెడ్డి, పి. వెంకట్రావు, ఎండి. యూసఫ్ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ వారికి సేవ పతకాలను అందజేసి ఘనంగా సత్కరించారు. వీరి ప్రతిభ బెటాలియన్ మొత్తానికి గర్వకారణమని కొనియాడారు.

**ఘనంగా తరలివచ్చిన సిబ్బంది**

ఈ వేడుకల్లో అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీ వి. అనిల్ కుమార్, శ్రీ డి. నరేందర్ రెడ్డి, శ్రీ డి. సత్యనారాయణ, శ్రీ రాంబాబు గార్లతో పాటు మినిస్టీరియల్ స్టాఫ్, పోలీస్ సిబ్బంది, హోంగార్డులు, కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నవ వధువు ఆత్మహత్య కేసులో అత్త, భర్త అరెస్ట్

**బుద్వేల్, జూన్ 2 (ప్రభాత ఉదయం)**


శ్రీకాంత్ ముదిరాజ్

మాణిక్యమ్మ కాలనీ లో నవ వధువు ఆత్మహత్య కు అత్త, భర్త లే కారణమని బావించిన రాజేంద్రనగర్ పోలీసులు వారిద్దరిని అరెస్ట్ చేసి మంగళవారం రిమాండ్ కు తరలించారు. ఇన్స్ పెక్టర్ ముత్తు యాదవ్, ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి వివరాలు వెల్లడించారు. రాజేంద్రనగర్ మాణిక్యమ్మ కాలనీ కి చెందిన శ్రీకాంత్ ముదిరాజ్ తో 11 నెలల క్రితం రాంనగర్ గుండు ప్రాంతానికి చెం దిన భవానీ తో వివాహం జరిగింది. పెళ్లైన నాటి నుంచి భవానీ ని అత్త కనకవ్వ వేదించడం మొదలు పెట్టింది. వారం రోజుల క్రితం కూడా అత్త వేదించగా, భర్త శ్రీకాంత్ ముదిరాజ్ కూడా వత్తాసు పలికాడు. దీంతో మానసిక వేధన కు గురైన భవాని ఆదివారం రాత్రి మాణిక్యమ్మ కాలనీ లో నివాసం ఉండే తమ నివాసంలో ప్యాన్ కు వైర్ తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భవానీ తండ్రి ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి ఇన్స్ పెక్టర్ ముత్తు యాదవ్ ల పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేసి కనకవ్వ శ్రీకాంత్ ముదిరాజ్ లను అరెస్ట్ చేసి మంగళవారం రిమాండ్ కు తరలించారు.





సైబర్ నేరాల పై రాజేంద్రనగర్ లో ర్యాలీ నిర్వహించిన పోలీసులు

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ముత్తు యాదవ్

బుద్వేల్, జూన్ 2 (ప్రభాత ఉదయం) : సెల్ ఫోన్ లో తెలియని లింకులను క్లిక్ చేయవద్దని రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ముత్తు యాదవ్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ లో సైబర్ నేరాల పట్ల యువతకు .అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఎవరైన ఫోన్ చేసి మీ వ్యక్తి సమాచారం అడిగితే చెప్పవద్దన్నారు. అనుమానిత కాల్స్ వచ్చినప్పుడు వెంటనే 1930 నెంబర్ కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. తెలియని యాప్స్ లో అత్యాశ కు వెళ్లి పెట్టుబడులు పెట్టవద్దన్నారు. బెట్టింగ్ యాప్స్ కు దూరంగా ఉండాలన్నారు. అవగాహన కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామక్రిష్ణ, ఈ శ్రీకాంత్, సాయికిరణ్, బాలక్రిష్ట, పాపి, అంజి, చేతన్, రాహుల్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



**బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) మ్యాపింగ్ చేస్తున్న సిబ్బంది. 2002 ఎన్నికలలో ఎక్కడ ఓటు వేశారో చెబుతు వివరాలు అందజేసినట్లయితే వారి పేర్లను ఓటరు జాబితా లో మ్యాపింగ్ చేసి వారి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకుంటున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు బండారి బాలక్రిష్ణ, రజనీకాంత్ గౌడ్ లు కోరారు. ప్రతి ఒక్కరు తమ పేర్లను మ్యాపింగ్ చేసుకోవాలని, లేనట్లయితే ఓటరు జాబితా లో పేరు గల్లంతయ్యే ప్రమాదం ఉంటుందన్నారు.**

**- బుద్వేల్, ప్రభాత ఉదయం**

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608